# తెలంగాణ పర్యాటకుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ల ఏర్పాటు

**-మంత్రి జూపల్లి కృష్ణారావు**

**నాగర్ కర్నూల్,ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** జమ్మూ కాశ్మీర్లో చిక్కుకున్న తెలంగాణ రాష్ట్ర పర్యాటకుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ లను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం చేస్తూ పనిచేస్తున్నామని తెలిపారు.పర్యాటకులు అధైర్యపడవద్దని జమ్మూ కాశ్మీర్ లో చిక్కుకున్న వారు 9440816071- 901065933 లేదా 04023450368 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.


తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్

STATE ROUNDUP

శుక్రవారం 25 -04-2025




## వైద్య వృత్తి గొప్పది.. వైద్యులు దేవునితో సమానం

- తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- వైద్యులుగా మంచి పేరు తెచ్చుకొని ప్రజలకు సేవ చేయాలి
- తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
- ఘనంగా పట్నం మహేందర్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మొదటి స్నాతకోత్సవం

2లో





## భూ భారతి ద్వారానే ప్రతి భూమి సమస్య పరిష్కారం



- జూన్ 2 నుండి క్షేత్రస్థాయిలో అమలు
- ధరణి వచ్చిన తర్వాత భూముల పంచాయతీలు పెరిగాయి
- ప్రభుత్వ భూములు ఎవరు కబ్జా చేసినా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలి
- భూ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలి
- భవిష్యత్తులో భూ సమస్యలు ఉండవు
- భూ భారతి చట్టంపై రైతులకు పలు అంశాలపై అవగాహన
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

7లో

# ఇంటర్ లో ప్రతిభ చాటిన మాటూరి హాస్య రూప

**హుస్నాబాద్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణానికి చెందిన మాటూరి హాస్య రూప ఇంటర్ ద్వితీయ సంవత్సర%శీ%లో అత్యంత ప్రతిభ కనబర్చినది. కరీంనగర్ ఆల్ ఫోర్స్ జూనియర్ కాలేజీలో ఎంపీసీ రెండవ సంవత్సరం చదువుతున్న హాస్య రూప ఇంటర్ ఫలితాల్లో 1000 మార్కులకు 973 మా ర్కులు సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన మాటూరి గోపి శైలజ దంప తులకు కుమారుడు కుమార్తె ఉన్నారు.. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ హాస్య రూప చిన్నప్పటి నుండి చదువులో ప్రతిభ కనపరుస్తూ ఉంది మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. హాస్య రూప మాట్లాడుతూ ఐపీఎస్ సాదించడమే నా లక్ష్యం అన్నా రు.



# భూ భారతి ద్వారానే ప్రతి భూమి సమస్య పరిష్కారం

**హుస్నాబాద్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) లో శుభం గార్డెన్స్ లో నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూ భారతి పై రైతు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. భూ భారతి చట్టంపై రైతులకు పలు అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. భూముల సమస్యల పరిష్కారానికి రైతుల సందేహాలు నివృతి చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మీ భూములకు సంబంధించి ఈ ప్రభుత్వంలో రక్షణగా ఎలాంటి వివాదాలకు లేకుండా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో భూ భారతి పై అవగాహన సదస్సు నిర్వహిస్తుందని తెలిపారు. భూమి అంటే అదొక గౌరవం గతంలో భూముల వివరాలు గ్రామాల వారిగా ఉండేవి హద్దులతో సహా చెప్పే పెద్దనుషులు ఉండేవారు అప్పట్లో మాటకు అంత విలువ ఉండేదన్నారు. సాదా కాగితాల మీద రాసుకొని అదే పత్రంగా ఉండేది తరువాత రిజిస్ట్రేషన్ ల ద్వారా జరిగిందన్నారు. భూముల విలువ పెరిగిన తర్వాత ఒక్కో భూమి ఇద్దరు రిజిస్ట్రేషన్ చేసుకోవడం అన్నదమ్ముల పంచాయితీ భూముల మధ్య వివాదంగా మారిందన్నారు. ధరణి వచ్చిన తరువాత భూముల పంచాయితీ పెరిగిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూమి ఎవరిదో సమగ్ర వివరాలతో భూ భారతి చట్టం తెచ్చాం, భూమి అమ్ముకోవాలన్న కొనాలన్నా పూర్తిగా వివరాలు ఉంటాయన్నారు. వారసత్వ భూముల్లో కూడా పంచాయతి ఉందని న్యాయబద్ధంగా విచారణ జరిగిన తర్వాత భూమి సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కోర్టుల వరకు పోవాల్సిన అవసరం లేదన్నారు.ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ ల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ధరణి ద్వారా 30-40 లక్షల సమస్యల పై అప్లికేషన్లు వచ్చాయన్నారు. భూ భారతి ద్వారానే ప్రతి భూమికి సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. ప్రభుత్వ భూములు ఎవరు కబ్జా చేసిన కలెక్టర్ దృష్టికి



తీసుకరావాలని రాజకీయాలకు అతీతంగా వాటిని కాపాడుతాం వాటిని అభివృద్ధి కొరకు వాడతాం అన్నారు. ఎక్కడైనా పేదలకు భూములు దానం చేసి ఉండి దానం చేసిన వారు మళ్ళీ గుంజుకున్న అన్నిటికీ రికార్డులు ఉంటాయన్నారు. భవిష్యత్ లో భూ పంచాయితీ లు ఉండవన్నారు. ప్రభుత్వం అనేక రకాలుగా ఆలోచన చేసి భూ భారతి తీసుకొచ్చిందని మీకు ఏ సమస్య ఉన్న అప్లికేషన్ పెట్టుకోవాలన్నారు. జూన్ 2 నుండి క్షేత్ర స్థాయిలో అమలు అవుతుందని తెలిపారు. మీ సమస్య ఏమున్నా అధికారుల దృష్టికి తీసుకురండి, సమస్య పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చొరవ తీసుకుంటారని భవిషత్ లో సమస్యలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి , ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, పిఏసీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు , ఆర్డీవో రామ్మూర్తి, కాంగ్రెస్ నాయకులు మాజీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ అక్క శ్రీనివాస్ , మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మా రవీందర్ , సరోజన, వల్లపు రాజు, పున్న సది లావణ్య , శ్రీనివాస్ , బూరుగు కృష్ణస్వామి, ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి గొప్పది.. వైద్యులు దేవునితో సమానం

**చేవెళ్ల ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి):** వైద్య వృత్తి గొప్పదని వైద్యులు దేవునితో సమానమని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం చేవెళ్లలోని పట్నం మహేందర్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మొదటి స్నాతకోత్సవాని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ... ఎంబిబిఎస్ పూర్తి చేసుకున్న వైద్య విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని కనిపించే దేవుడు వైద్యుడు అని అన్నారు. దేశంలో వైద్యరంగంలో అపార అవకాశాలు ఉన్నాయని డబ్ల్యుఎచ్ఓ ప్రకారం ప్రతి మందికి ఒక డాక్టర్ ఉండాలని గతంలో ఏదైనా జబ్బు చేస్తే ట్రీట్మెంట్ కోసం అమెరికా వెళ్లే వారిని ఇప్పుడు దేశంలో అధునాతర పరికరాలతో అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు వచ్చాయని హైదరాబాద్ లో కూడా వరల్డ్ క్లాసు హాస్పిటల్స్ ఉన్నాయని వేరే దేశాల నుండి చికిత్స కోసం మన దగ్గరికి వస్తున్నారన్నారు. ఇప్పటివరకు పుస్తకాల ద్వారా నేర్చుకున్నారని ఇకముందు ప్రాక్టికల్ గా పని చేయాల్సి ఉంటుందని మంచి అస్తవాసి అని పేరు ఉన్న డాక్టర్ను వెతుక్కుంటూ పేషెంట్స్ వస్తారన్నారు. వైద్యవృత్తి భిన్నమైనదని ఇందులో ఆదాయం మీద కంటే సేవ గుణం ఎక్కువగా ఉండాలి అన్నారు. రోగులకు సేవ భావంతో వైద్యం చేయాలని పేదల పట్ల మానవత దృక్పథంతో మెలగాలని పేషెంట్లకు మందులతో పాటుగా ఆప్యాయంగా పలకరించడం ధైర్యం చెప్పడంతో సగం జబ్బులు తగ్గిపోతాయి అన్నారు.ప్రతి రంగంలో పోటీ వాతావరణం ఉన్నట్లే వైద్యరంగంలో కూడా ఉంటుందని వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని కొత్త మెడిసిన్స్ కనుగొంటున్నారని పోటీని ఎదుర్కోవడానికి మీరు ఎప్పటికీ సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య రంగానికి అధిక ప్రాముఖ్యత ఇస్తున్నారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రాష్ట్రంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో వైద్య రంగానికి 12,393 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచిందన్నారు.కొత్తగా 8 ప్రభుత్వం మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తీసుకొచ్చారని దీంతో రాష్ట్రంలో ఎంబిబిఎస్ సీట్ల సంఖ్య పెరిగింది అన్నారు. రాష్ట్రంలో కొత్తగా 16 నర్సింగ్ కాలేజీలను 28 పారామెడికల్ కాలేజీలను ప్రారంభించింది అని గుర్తు చేశారు. ఉస్మానియా ఆసుపత్రిని 2,700 కోట్లతో అధునాతర అంగులతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఇతర అత్యవసర పరిస్థితుల బాధితుల ప్రాణాలు కాపాడుకునేలా రాష్ట్ర జాతీయ రహదారులపై ప్రతి 30 కిలోమీటర్లకు ఒకటి చొప్పున ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది అన్నారు. పది జిల్లాకు సెంట్రల్ మెడిసినల్ స్టోర్ ఏర్పాటు చేసిందన్నారు. నేను కూడా గ్యాక్ ట్రస్ట్ ద్వారా వికారాబాద్ ప్రాంతంలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ పేదలకు వైద్య సేవలను అందిస్తున్నానని తెలిపారు. పట్నం మహేందర్ రెడ్డి రాజకీయాలలో ఉంటూ ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవలు అందించడంతో పాటుగా మెడికల్ కాలేజీ స్థాపించి డాక్టర్లను తయారు చేస్తున్నారని ఈ మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉన్న 1200 బెట్స్ హాస్పిటల్ ద్వారా ఈ ప్రాంతంలోని పేదలకు వైద్య సేవలు అందిస్తున్నందుకు




వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. ఎంబిబిఎస్ విజయవంతంగా పూర్తి చేసుకున్న మీరు వైద్య వృత్తిలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

**డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ...**

కళాశాలలో మొత్తం 132 మంది విద్యార్థులు పట్టా పొందారన్నారు. వైద్యులు దేవునితో సమానమని దేవుడు జన్మనిస్తే వైద్యులు ప్రాణాలు కాపాడుతారన్నారు. కరోనా లాంటి మహమ్మారిని భారత వైద్యులు తరిమికొట్టి ప్రపంచాన్ని కాపాడిందని గుర్తు చేశారు. డాక్టర్లుగా రుచి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పీజీలు పిహెచ్డిలు చేసి ప్రపంచానికి జ్యోతిగా నిలవాలని సూచించారు పరిశోధనలు చేయండి ప్రజాసేవ చేయాలని పేదలకు సేవ చేయండి అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ అవార్డు గ్రహీత వరప్రసాద్ రెడ్డి, ఎస్ ఆర్ గ్రూప్స్ చైర్మన్ వరదారెడ్డి, తిరుపతి రెడ్డి సంతోష్ రెడ్డి పివి సత్యనారాయణ ప్రిన్సిపాల్ జోయారాని సూపర్డెంట్ రామకృష్ణారెడ్డి, ఏవో వినోద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ విజయ ఆర్యన్ ఫర్నిచర్స్ షోరూం ప్రారంభోత్సవం

ఎల్బీనగర్ బజాజ్ జ్యోతి ప్రతినిధి : బైరామల్ గూడలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ విజయ ఆర్యన్ ఫర్నిచర్స్ షోరూం ప్రారంభోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రియా మోహన్ ఏర్పాటు చేసిన ఈ షోరూమ్ ను స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, నటుడు అలీ భార్య జుబేదా అలీ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బైరామల్ గూడ ప్రాంతంలో ఇంత పెద్ద ఫర్నిచర్ షోరూమ్ ను ఏర్పాటు చేసినందుకు నిర్వాహకురాలు ప్రియా మోహన్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ప్రతి ఇల్లు, ఆఫీస్ విజయ్ ఆర్యన్ ఫర్నిచర్ తో నిండిపోవాలని ఆకాంక్షించారు. వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందించి వారి మన్ననలు పొందాలని సూచించారు. నిర్వాహకురాలు ప్రియా మోహన్ మాట్లాడుతూ..తమ షోరూమ్ లో డైనింగ్ టేబుల్స్, సోఫా సెట్స్, బెడ్ రూమ్ సెట్స్ విత్ మ్యాట్రెస్, ఆఫీస్ ఫర్నిచర్, కుర్చీలు, వార్డ్‌రోబ్ మరియు డ్రెస్సింగ్ టేబుల్స్ వంటి ఇంట్లోకి కావలసిన అన్ని రకాల గృహోపకరణాలు లభిస్తాయన్నారు. తాము అందుబాటు ధరలలో నాణ్యమైన వస్తువులు అందజేస్తున్నామన్నారు. తమ వద్ద ఎక్కడా లభించని ఎక్స్ క్లూజివ్ ఫర్నిచర్ అందుబాటులో ఉందని తెలిపారు. అలాగే వినియోగదారుల అభివృద్ధికి తగ్గట్లు తాము ఫర్నిచర్ తయారు చేసి ఇస్తామన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా పలు ఉత్పత్తులపై 30% నుండి 50% వరకు డిస్కౌంట్ ఇస్తున్నావన్నారు. కావున పరిసర ప్రాంతాల ప్రజలు తమ షోరూమ్ ను సందర్శించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకురాలు ప్రియా మోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## కాశ్మీర్లో యాత్రికులపై ఉగ్రదాదులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.



కల్హే ర్. 24. ఏప్రిల్ టప్రజా జ్యోతి: సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్ర కల్హే ర్ లోని సామాజిక సేవకులు,ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంయుక్త మెదక్ సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ సంతోష్ రావు. సామాజిక సేవకులు, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మెదక్ జిల్లా జాయింట్ సెక్రటరీ శాంరాయినోళ్ళ సంతోష్ రావు మొన్న కాశ్మీర్‌లో యాత్రికులపైన ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా కండిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మతం పేరిట జరిగిన దాడిలో సుమారు 24 మంది చనిపోగా, కొంత మంది క్షతగాత్రులయ్యారు.మతోన్మాద, ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించడమే కాకుండా ఇట్టి మతఛాందస ఉగ్రసంస్థల్ని భారత ప్రభుత్వం వెంటనే మట్టుపెట్టాలని, దాడిలో ప్రాణాలు కోల్పోయిన మరియు క్షత గాత్రులని ఆదుకోవాలని కోరారు.అమాయక ప్రజలపై ఉగ్రవాదులు దాడి చేయదాన్ని రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. భారతదేశంలో మతం పేరిట ఎవరు దాడి చేసిన ఉపేక్షించకూడదని కేంద్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# భూభారతి'తో నిర్ణీత గడువు లోపు భూ సమస్యలు పరిష్కారం



సంగారెడ్డి , ఏప్రిల్ 24 ,ప్రజా జ్యోతి న్యూస్ 4 : నిర్ణీత గడువు లోపు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహదపడుతుందని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. భూమి హక్కుల రికార్డులలో ఏవైనా లోటుపాట్లు, తప్పులు ఉంటే వాటిని సవరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ నూతన ఆర్.ఓ.ఆర్ -2025 చట్టం వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం లోనినాగలిగిద్ధ,మనూర్,సిర్గాపూర్ , మండల కేంద్రాలలో భూభారతి చట్టంపై గురువారం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, నారాయణఖేడ్ శాసన సభ్యులు సంజీవరెడ్డి , ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. అప్పీలు చేసుకున్న సన్న చిన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు.. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టంతో అసైన్మెంట్ కమిటీలు పునరుద్ధరణ చేశారని,గత ప్రభుత్వ%శీ% భూ చట్టాల్లో ఎన్నో అక్రమాలు చేసిందని,భూ భారతి చట్టం కోసం దేశం లో ఎన్నో భూ చట్టాలు అధ్యయనం చేసి ఈ చట్టాన్ని రూపొందించారని,నారాయణఖేడ్ నియోజక వర్గంలో 32 కోట్ల రూపాయలు రుణ మాఫీ జరిగిందని,ఈ ప్రాంతానికి త్రాగునీటి అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని , సబ్సిడీపై చాలా వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిందన్నారు. నారాయణఖేడ్ ప్రాంతానికి వైద్య,విద్య వ్యవస్త చాలా బలోపేతం అయిందన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మాధురి,జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీవో అశోక చక్రవర్తి, తహసీల్దార్ విష్ణు సాగర్, డిప్యూటీ తాసిల్దార్ ఆదర్శ్ కుమార్, రెవెన్యూ అధికారులు, రైతులు, రైతు సంఘాలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో తొలిసారిగా అల్లోగ్రాఫ్ట్ టెండన్ ఆగ్మెంటేషన్ ద్వారా శోల్డర్ జాయింట్ ప్రిజర్వేషన్ శస్త్రచికిత్స %-% అపోలో హాస్పిటల్స్ జూబ్లీహిల్స్లో ఘన విజయం

హైదరాబాద్, 24% ఆధునిక ఆర్థోపెడిక్ చికిత్సలో అపూర్వమైన ముందడుగుగా, అపోలో జూబ్లీహిల్స్లో తెలంగాణలోనే తొలి అల్లోగ్రాఫ్ట్ టెండన్ (ఆకిలీస్ టెండన్) ఆధారిత లోయర్ ట్రాపీజియస్ ట్రాన్స్ఫర్ విజయవంతంగా నిర్వహించారు. ప్రముఖ షోల్డర్ సర్జన్ డా. ప్రశాంత్ మేశ్రం ఈ సంక్లిష్ట శస్త్రచికిత్సను నిర్వహించారు. ఇటువంటి చికిత్స అపోలో గ్రూప్ ఆసుపత్రుల్లో తొలిసారిగా జాయింట్ ప్రిజర్వేషన్ కోసం అల్లోగ్రాఫ్ట్ టెండన్ను ఉపయోగించి చేయడం విశేషం వివరాల్లోకి వెళితే 55 ఏళ్ల శక్తివంతమైన వ్యక్తి ఈ శస్త్రచికిత్సకు అర్హులయ్యారు. ఒక ప్రమాదంలో గాయం పొందిన అనంతరం ఆరు నెలలుగా తీవ్రమైన నొప్పి మరియు చేతిలో బలహీనతను ఎదుర్కొంటున్నారు. మాసివ్, మరమ్మతులు చేయలేని రోటేటర్ కఫ్ టియర్తో పాటు ఆర్మ్ జాయింట్లో ప్రారంభ దశ ఆర్థ్రైటిస్ ఉన్నట్లు నిర్ధారించబడింది. పలు ఆసుపత్రులను సంప్రదించిన తర్వాత, వారు అపోలో ఆసుపత్రి జూబ్లీహిల్స్ ని డా. మేశ్రంని సంప్రదించారు. అతి సంక్లిష్టమైన ఈ ఆర్థ్రోస్కోపిక్-అసిస్టెడ్ లోయర్ ట్రాపీజియస్ ట్రాన్స్ఫర్ శస్త్రచికిత్సలో ఆకిలీస్ టెండన్ అల్లోగ్రాఫ్ట్ను నిష్ణాతంగా ఉపయోగించారు. బైసెప్స్ టెండన్ రీ-రూటింగ్, సబ్స్కాపులారిస్ టెండన్ మరమ్మతులతో కూడిన ఈ చికిత్స ద్వారా భుజం ఫంక్షన్ను పునరుద్ధరించి, ఆర్థ్రైటిస్ను నివారించే ప్రయత్నం జరిగింది. ఆపరేషన్ తర్వాత చేసిన స్కాన్లో శోల్డర్ జాయింట్లో మారిన హెడ్ పొజిషన్ తిరిగి



సరిచేయబడినట్లు వెల్లడైంది. ఈ శస్త్రచికిత్స విజయవంతం కావడంలో అనస్తీషియా నిపుణులు, సర్జికల్ సాంకేతిక నిపుణులు, నర్సులు, మరియు ఓపరేటింగ్ రూమ్ సిబ్బంది కీలక పాత్ర పోషించారు. అపోలో ఆసుపత్రి జూబ్లీహిల్స్ లక్ష్యం ప్రతి రోగికి స్వాతంత్ర్యం, గౌరవం, జీవన నాణ్యతను పునరుద్ధరించడం. సంక్లిష్ట మస్కులో స్కెలిటల్ సమస్యలకు జ్ఞానం, ధైర్యం, సేవా నిబద్ధతతో పరిష్కారాలు అందించడంలో ఇది ఒక కొత్త మైలురాయి.

# చెరువుల సుందరీకరణలో రాజీ పడే ప్రసక్తే లేదు

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని 9 చెరువులను అభివృద్ధిపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే స్థానికంగా ఉంటున్న ప్రజలకు, ఆ ప్రాంతంలో కొనుగోలు చేసిన వారికి ,పట్టాదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి తగిన న్యాయం చేయాలని ఇటీవల ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైడ్రా కమిషనర్ రంగనాథుని కలిశారు. ఈ నేపథ్యంలో గురువారం హైడ్రాధికారులు కూకట్ పల్లి నియోజకవర్గం లోని నల్లచెరువు,కాముని చెరువు ,సున్నం చెరువు ప్రాంతంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎవరైతే ప్రజలు స్థానికంగా కొనుక్కున్నవారిని, పట్టాదారులకు తగిన న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే టిడిఆర్ విషయంలో వారికి భరోసా ఇచ్చే విధంగా అధికారులతో మాట్లాడి సమస్యను కొలిక్కి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల చేత మూడు పర్యాయాలు ఎన్నుకున్న కృతజ్ఞతా భావంతో ఎవరికీ కూడా ఇబ్బంది కలగకుండా న్యాయం చేసే విధంగా వారికి అండగా ఉంటానని, అలాగే చెరువులు అభివృద్ధి విషయంలో కూడా రాజీ పడే ప్రసక్తే లేదని అందుకే ఎవరికి నష్టం లేకుండా చెరువులను అభివృద్ధి పరచాలని అధికారులకు తెలపడం జరిగిందని ఆయన అన్నారు.

## కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** ఎల్లవేళలా కార్మికుల పక్షాన పోరాడుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని "రిషిక్ ఇంజనీరింగ్ సర్వీస్ శ్రీరామ్ నగర్ సూరారం" ఇండస్ట్రియల్ ఏరియా కంపెనీ లో పవన్ కుమార్ కార్మికుడు ఒక కాంట్రాక్టర్ అవినాష్ దగ్గర గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీలో పని చేస్తూ ఉండేవాడు. కంపెనీ యజమాన్యం పవన్ కుమార్ అనే హెల్పర్ కు గత నెల ఫిబ్రవరి వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో విధులకు వెళ్లడం లేదు. ఫిబ్రవరి నెల వేతనం ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ కాంట్రాక్టర్ అవినాష్ ను అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ కాంట్రాక్టర్ అవినాష్ తో పలుమార్లు చర్చించి కార్మికుడు పవన్ కుమార్ కు రావాల్సిన ఫిబ్రవరి నెల వేతనాన్ని ఇప్పించారు. కార్మికుడు పవన్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడంలో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## పాపిరెడ్డి నగర్ లో కొనసాగుతున్న అక్రమ వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ అధికారులకు వినతి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో గత కొంతకాలంగా అక్రమంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ సోమవారం కూకట్ పల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో అదేవిధంగా కూకట్ పల్లి సర్కిల్ కార్యాలయంలోని ప్రజావాణిలో బస్తీ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి అధికారులకు వినతి అందిస్తూ విజ్ఞప్తి చేశారు. పాపిరెడ్డి నగర్ బస్తీలో అక్రమంగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి నిత్యం లక్షల లీటర్లను తోడేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. బస్తీలో నీటి ఎద్దడి తలెత్తడంతో పాపిరెడ్డి నగర్ బస్తీ వాసులందరూ ఏకతాటిపైకి వచ్చి వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ గతంలో నిరసనలు సైతం చేపట్టారు. ప్లాంట్ల నిర్వాహకులకు కనీసం కనువిప్పు సైతం కాకపోవడంతో సోమవారం వివిధ విభాగాల అధికారులకు పెద్ద ఎత్తున బస్తీవాసులందరూ తరలి వెళ్లి చంద్రారెడ్డి సమక్షంలో వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ వినతి పత్రాలు అందించి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ బస్తీ వాసులు, సంక్షేమ సంఘం, ఆలయ కమిటీ, సంఘం ఇతర నేతలు, బస్తి మహిళలు అత్యధికంగా పాల్గొన్నారు.

## ప్రజావాణి శేరిలింగంపల్లి జోన్ లో ఫిర్యాదులు




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్ గూడ ,పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 27 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 8, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 11, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 5 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు.ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పరిశీలన

**పాల్గొన్న అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు**

**యాచారం, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** మల్కీజుగూడలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఇళ్ల స్థలాల నివాసాలను గురువారం హౌసింగ్ ఏఈ సూర్యవంశీ పంచాయతీ కార్యదర్శి మమత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ళ ఎంపిక పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అర్హులైన వారందరికీ కచ్చితంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి చేకూరనున్నట్లు అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఎంపికైన లబ్ధి దారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పాల్గొన్న నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదలకు ఉపయుక్తంగా ఉంటుందని ఇళ్ల కోసం లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ గౌరారం వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ తనయుడు చీర శేఖర్, నాయకులూ దేరంగుల పాండు, కారోబర్ జగన్, ప్రకాష్ తదితరులు ఉన్నారు.





## దళిత రత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**కోహెడ, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి):** జాతీయ మాల మహానాడుగా కన్వీనర్ మరియు దళిత రత్న అవార్డు గ్రహీత ఆర్. కిషోర్ ని కోహెడ మండల అంబేద్కర్ కమిటీ హాల్లో మాజీ బీఎస్పీ మండల అధ్యక్షుడు మహేష్ బాబు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మిఠాయిల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహేష్ బాబు మాట్లాడుతూ, "దళితుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కిషోర్ చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు దళిత రత్న అవార్డును ప్రకటించడం ఎంతో గర్వకారణం. ఆయన వంద రోజుల్లో మరిన్ని అవార్డులతో పాటు ఉన్నతమైన పదవుల్లో ఉండాలని ఆకాంక్షిస్తున్నా అనితెలిపారు.కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు వేల్పుల శంకర్, వేల్పుల పవన్ కుమార్, మధు, బాబు, కిష్ట స్వామి పాల్గొన్నారు.

# ఇది రోడ్డే నా సారూ...బిమోకాలు లోతు గుంతలు. దారి పొడవునా గుంతలు.కంకరనే



## శాంతికి భంగం కలిగించేందుకే ఈ దుశ్చర్య...

**మొయినాబాద్: ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి ) :** కాశ్మీర్ ప్రశాంతంగా ఉండొద్దని లక్ష్యంతోనే టెర్రరిస్టులు పర్యాటకులపై అత్యంత కీరతకంగా కాల్పులు జరిపారని పౌర సమాజంలో ఇలాంటి క్రూర చర్యలకు చోటు లేదని హిమాయత్ నగర్ భజ్ రంగ్ దళ్ కమిటీ అధ్యక్షుడు ఎం. అభిషేక్ ముదిరాజ్ స్పష్టం చేశారు. పహాల్గంలో దుర్ఘటనలో మృతి చెందిన వారికి గ్రామ బజ్ రంగ్ దళ్ కమిటీ అధ్యక్షుడు ఎం. అభిషేక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ వార్డు కార్యాలయం నుంచి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ వీర మరణం పొందిన అమరవీరులకు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అభిషేక్ ముదిరాజ్ మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయక పర్యాటకులపై మతం పేరిట విచక్షణ రహితంగా కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండించారు. కాశ్మీర్ ప్రశాంతంగా ఉండొద్దని లక్ష్యంతోనే టెర్రరిస్టులు పర్యాటకులపై అత్యంత కిరాతకంగా కాల్పులు జరిపారని, పౌర సమాజంలో ఇలాంటి క్రూర చర్యలకు చోటు లేదని స్పష్టం చేశారు. మతం పేరిట ఉగ్రదాడి సిగ్గుమాలిన చర్య అని దీనిని యావత్ ప్రపంచం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. భారత్ లో ఆర్టికల్ 370 తొలగించిన తర్వాత జమ్ము కాశ్మీర్ లో ఎంతో అభివృద్ధి జరుగుతుంది అని దాదాపు మూడు దశాబ్దాల తర్వాత అక్కడి అందమైన ప్రదేశాలను చూసేందుకు మంచి వాతావరణం ఏర్పడిందని వారి జనజీవనం సంతోషంగా సాగుతుంటే ఓర్వలేకనే పాకిస్తాన్ ఇలాంటి దుచ్చర్యాలకు దిగిందని దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మహేందర్ యాదవ్, జిల్లా గోరక్ష ప్రముఖ కాసుల సురేష్ గౌడ్, శాంతి యువజన సంఘం అధ్యక్షుడు బుర్రకాయల నరేష్ ముదిరాజ్, బురకాయల రాజు ముదిరాజ్, రాజు ముదిరాజ్, జల్లేల రవి యాదవ్, నూనె మురళి, షాబాద్ కిషన్, పాటి శేఖర్ గౌడ్, కావాలి నవీన్, నవీన్ గౌడ్, రమేష్, జల్లెల వెంకట్, కుమ్మరి శివ, గుండు మల్లేష్, మంగలి శ్రీను, వీర స్వామి, బాబు నాయక్, పాల్గొన్నారు.



అనంత్ నాగ్ జిల్లాలోని ప్రఖ్యాత పర్యాటక కేంద్రం పహెల్గం లో పర్యాటకులపై ఉగ్రవాదులు కొనసాగించిన పాశవిక దాడిని,నరమేధాన్ని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నాము. దాడిలో మరణించిన 28 కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నాము. ఇది మానవత్వం పై జరిగిన దాడిగా భావిస్తున్నాము. విచక్షణ వివేకం ధ్యేయం లేని ఉగ్ర మూకలను కఠినంగా కట్టడి చేయాలని కోరుతున్నాము. ఈ దాడి దేశ ప్రతిష్టను,భిన్నత్వంలో ఏకత్వం వారసత్వంతో జీవిస్తున్న ప్రజల సామరస్యత సహజీవన విలువలకు విఘాతం కలిగించే చర్యగా భావిస్తున్నాము. దేశ విదేశీ పర్యాటకులకు ఆహ్లాదాన్ని ఆనందాన్ని ఇచ్చే స్వర్గ ధామంగా నిలిచే కాశ్మీర్ లో ఇలాంటి ఘటనలకు చోటు లేకుండా వేయాలి.





**.బీతారు రోడ్డు కాదు,రాళ్ల దారి.బి10 కిలో మీటర్ల పొడైన రోడ్డు దుస్థితి. 2 సంవత్సరాలనుండినరకము అనుభవిస్తున్న ప్రజలు**

**ముని పల్లి ఏప్రిల్ 24 (ప్రాజాజ్యోతి ):** ఇది ఏం రోడ్డు సారు ఇంతకు ఇది రోడ్డు అంటారా?ఇప్పటికే రెండు సంవత్సరాలైంది.ఇంకెన్నాళ్ళు ఈ దుస్థితి.ఎవ్వరూ పట్టించుకోరా?రాజకీయాలంటే గిట్లాగే ఉంటాయా?మేము ఏమైనా గట్టు గుట్ట ఆడవు ల్ల ఉన్నామా?యేమిటీ ఈ పరిస్థితి ?అంటూ ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే ,ముని పల్లి మండల కేంద్రం మొదలు కొని మల్లా రెడ్డి పేట,బుస్సా రెడ్డి పల్లి,గ్రామాల మీదుగా సింగూరు ప్రాజెక్టు వరకు సుమారు 10 కిలో మీటర్ల కు పైగా దూరములో ఈ అవస్థ కొనసాగుతుందని ఈ ప్రాంత గ్రామాల ప్రజలు చెప్పుతున్నారు.ప్రజా జ్యోతి గురువారము రోజున ఇక్కడ ప్రజా సమస్యలపై ప్రత్యేకం గా పర్యటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు ప్రధానంగా రోడ్డు సమస్య వెంటాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాత రోడ్డు ను తవ్వే సి సుమారు రెండు సంవత్సరాలైంది. అప్పటి నుండి ఇప్పటి వరకు రోడ్డు పై ప్రయాణము చెయ్యాలంటే నరకము అనుభవిస్తున్నాము అని అంటున్నారు.మా గ్రామాల నుంచి మా పిల్లలను పాఠ శాల లకు ,కళాశాలకు పంపాలంటే చెప్పుకోలేని గోస పడ్తున్నామని చెప్పారు.అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే ఆటో డ్రైవర్లు రావటం లేదని అంటున్నారు.కొనఊపిరి తో ఉన్న ప్రాణాలు మధ్యలోనే వెళ్ళుతున్నాయని అన్నారు.కొందరు విద్యార్థులు రోడ్డు సమస్య కారణంగా విద్యకు దూరమవుతున్నారని చెప్పారు. వేసవికాలం, చలి కాలం సీజన్లో గుంతలు ,రాళ్ల పైనే ప్రయాణించాల్సి వస్తుందని అన్నారు.వర్షాకాలంలో అయితే పూర్తిగా రోడ్డు మొ కాలు లోతు గుంతలు,వర్షపు నీరు నిలిచి చెరువులను తలపిస్తాయి అని అసలు రోడ్డు దారి పొడవునా కనిపించదని చెప్పుతున్నారు.దీంతో ప్రజలు ఎన్నో ప్రమాదాల భారిన పడ్తున్నారని అంటున్నారు.ఈ రోడ్డు మారుమూల ,దట్టమైన అడవుల లో కూడలేదని నిరంతరము పుల్కల్,ఆందోల్,సదాశివపేట, రాయి కోడు ,ఝరాసంగం,మండలాలు ,జాతీయ రహదారి. 65 పై గల బుదేరా చవురస్థాలను కలిపే జహీరాభాద్, హైదరాబాద్, నగరాలను కలిపే ప్రధాన దారి అని చెప్పుతున్నారు.సదాశివ పేట నుండి ,బుదేరా నుండి .గ్రామాలకు ఆర్ టీ సీ బస్సులు గతంలో వచ్చేవని రోడ్డు బాగు లేని కారణంగా బస్సులను ఆర్ టి సి అధికారులు నిలిపి వేయటం జరిగిందని ప్రజలు చెప్పుతున్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాములో రోడ్డు నూ పూర్తిగా తవ్వేశారని ,ఎన్ని కల కోడ్ కారణంగా పనులను ఆపామని,తర్వాత వేస్తామని పాలకులు అధికారులు చెప్పారని ,ఆ తర్వాత ఇప్పటి వరకు రోడ్డు ను ఎవరుబాగు చేయటం లేదన్నారు.పార్టీలు ప్రభుత్వాలను ప్రక్కన పెట్టుకోవాలి అని ప్రజా శ్రేయస్సు కోసం ,అభివృద్ధి కోసం అధికార పార్టీ,ప్రతి పక్షపార్టీలు కృషి చేయాలని ప్రజలు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నారు.వచ్చేది వర్షాకాలము సీజను,కనీసము రోడ్డు పై కంకర నైనా నిపాలని,తారు రోడ్డు వెయ్యటానికి ప్రభుత్వము ప్రయత్నించాలని కోరుతున్నారు.( పమాదాల నివారణకు,జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. ప్రయాణాలు సాఫీగా సాగేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యే ను,నాయకులను, అధికారులను, కాంట్రాక్టర్లను ప్రజలు కోరుతున్నారు.

# భూ భారతి చట్టం రైతుల ఆత్మీయ చుట్టం

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**



**మొయినాబాద్ , ఏప్రిల్ 23. (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై ఏర్పర్చుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి గురువారం తెలిపారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని స్టార్ కన్వెన్షన్ లో భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు భూ భారతి చట్టంపై సందేశం, రైతులకు వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ...భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందన్నారు. ఈ చట్టం రైతులకు ఆత్మీయ చుట్టం అన్నారు. పారదర్శకత జవాబుదారితనం ఈ చట్టం లక్ష్యమన్నారు. భూ సమస్యలను శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సేవలు న్యాయ సలహాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. సాదా బై నామాలు పరిష్కరించబడతాయన్నారు. ఎంతో మందిమేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేశారని వివరించారు. భూ పరిపాలన వ్యవస్థ అనేక దశల్లో అభివృద్ధి చెందిందని, గతంలో జరిగిన కొన్ని చట్టాలు, సర్వేలు, పాస్బుక్, ఆర్.ఓ.ఆర్ చట్టం వంటి చర్యలను గుర్తుచేశారు, ధరణి పోర్టల్లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు. ఈ చట్టాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. చట్టం రూపొందించే సమయంలో రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలను ప్రస్తావించి, అభిప్రాయాలను చట్టంలో ప్రతిబింబించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందువరచారని, దీనివల్ల ఏ మాడ్యూల్ లో సమస్యకు, ఏ దరఖాస్తు చేయాలో రైతులకు అర్థమయ్యేది కాదని అన్నారు. భూ భారతిలో సులభమైన మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంటుందని వివరించారు. భూ భారతి చట్టంలో తహసిల్దార్ స్థాయి నుండి సీసీఎల్ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే అప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడిందని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.



# మొయినాబాద్ లో ర్యాలీ చేపట్టిన ఏబీవీపీ నాయకులు

మొయినాబాద్ ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి) కాశ్మీర్ లోని అనంతనాగ జిల్లాలోనివ పహాల్గాంలో ఉగ్రవాదుల దుశ్యర్చను తీవ్రంగా నిరసిస్తూ గురువారం మొయినాబాద్ మున్సిపాలిటి కేంద్రంలో ఏబీవీపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. గురువారం ఏబీవీపీ షాపురం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ర్యాలీని హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై చేపట్టారు. వాళ్లు చేపట్టిన ర్యాలీలో హిందువులు పెద్ద ఎత్తున ర్యాలీ ధర్నా చేశారు. శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. భవిషత్తులో పాకిస్తాన్ చిక్కుల్లో ఇరుకోవడం ఖాయమని అన్నారు. గడప లోపల మన కులం గడప దాటితే మనమంతా హిందువులం, దేశంలో ఉంటూ రాజకీయాలు చేస్తున్న ఎంఐఎ పార్టీ నేతలు ఇప్పుడు ఉగ్రవాదుల చర్యల పట్ల ఎందుకు స్పందించడం లేదని పాకిస్తాన్తో ఎంఐఎం ఏమన్నా చేతులు కలుపుతుందేమోననే అనుమానాలు దేవ ప్రజలకు వస్తుందని చెప్పారు. ఖబర్దార్ పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా దేశం యొక్క సహానాన్ని పరీక్షించవద్దని దేశం తిరుగబడితే తమ దేశ పరిస్థితి ఏమవుతుందో ఆలోచన చేసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాపురం శ్రీకాంత్, మహేష్, పాండు, శ్రీనివాస్, బిందు కిరణ్, వికాస్, వినోద్, కార్యకర్తలు పాల్గొన్నారు,

# గిట్టుబాటు ధర కోసమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

యాచారం, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): డిసిఎంఎస్ ఆధ్వర్యంలో యాచారం, మంతన్ గౌరెల్లిలో, ఐకెపి ఆధ్వర్యంలో నందివనపర్తి, చింతపట్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్రెడ్డి అభిషేక్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ కర్ణాకర్ ఇతరులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని పేర్కొన్నారు. రైతులంతా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తద్వారా ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందాలని పేర్కొన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రేడ్ - ఎ వడ్లకు క్వింటాల్ కు రూ. 2,320లు, సాధారణ రకంకు రూ.2,300లు, సన్న వడ్లకు క్వింటాలుకు అదనంగా రూ.500 లు బోనస్ లబిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ లు అక్బర్, నరసింహ, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, నాయకులు అరవింద్ నాయక్, అమృత సాగర్, ఎంఈఓ రవినాథ్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు రైతులు పాల్గొన్నారు.



# సమ్మర్ క్యాంపులను . ఆసక్తి ఉన్న యువ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోండి

కల్హేర్. 24. ఏప్రిల్ టప్రజా జ్యోతి : సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం ఎంపిక చేసిన కొన్ని మండల కేంద్రాలలో. నియోజవర్గానికి చెందిన అన్ని మండలాలకు సంబంధించిన యువతి యువకులు ఫుట్‌బాల్ మరియు కబడ్డీ క్రీడాకారులు సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని పి.ఈ.టి ఎం.శ్రీనాథ్ అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. జిల్లా యువజన మరియు క్రీడా శాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ (ఎస్.ఏ.టీ.ఎస్), హైదరాబాద్, మరియు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు, 2025 వార్షిక సంవత్సరానికి గాను మే 1 నుండి 31 వరకు ఫుట్‌బాల్, కబడ్డీ కోచింగ్ సమ్మర్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులు గ్రామీణ ప్రాంతాల్లో 10, నగర ప్రాంతాల్లో 12 సంఖ్యలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. నారాయణఖేడ్ మండల పరిధిలోని జుజాల్పూర్‌లో ఫుట్‌బాల్ సమ్మర్ క్యాంప్, నారాయణఖేడ్ పట్టణంలో కబడ్డీ సమ్మర్ క్యాంప్ నిర్వహించడం



జరుగుతుందన్నారు. ఉదయం: 6 గంటల నుండి 9 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు శిక్షణ అవ్వడం జరుగుతుందన్నారు. ఉచిత శిక్షణా శిబిరాలు క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9660 44730 ఈ నెంబర్ పై సంప్రదించవలన్నారు.

# జమ్ముకశ్మీర్ పహాల్గాం మృతులకు నివాళులు

**యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో నిర్వహణ**

జమ్ముకశ్మీర్ పహల్గాంలో టూరిస్టులపై జరిగిన దాడిని ఖండిస్తూ యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయం భగత్ సింగ్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. అందాల కాశ్మీరును తిలకించడానికి వెళ్లిన టూరిస్టులపై అత్యంత దారుణంగా కాల్పులు జరిపి 28 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదాన్ని తుది ముట్టించాలంటూ నినాదించారు. భారతదేశంలోని ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించాలన్నారు. పర్యాటకులు మన దేశంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందాన్నారు. పార్టీలు ఏవైనా, అధికారం ఎవరిదైనా దేశ ప్రజల రక్షణకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పహల్గాంలో జరిగిన సంఘటన యావత్తు దేశాన్ని కదిలించిందని, మరోసారి ఇలాంటి దుశ్చర్యాలు జరగకుండా పార్టీలకు అతీతంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్



యాంటీకరప్షన్ ఫౌండర్ రాజేంద్ర, గ్రేటర్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, మహిళా చైర్మన్ డా. స్రవంతి, రాష్ట్ర మహిళా అధ్యక్ష, కార్యదర్శులు గీతానంద్, స్వప్న, జాతీయ కార్యవర్గసభ్యులు కొమటి రమేశ్ బాబు, వరికుప్పల గంగాధర్, బత్తిని రాజేశ్, నాగేంద్ర, పాశిగంటి వంశీకృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని తుద ముట్టించాలి: సిపిఐ రామకృష్ణ, కే చందు యాదవ్

**పహిల్గాం ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి**



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): దేశంలో ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనీ. శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి సిపిఐ రామకృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పహిల్గమ్ ఘటనలో అమాయకులైన పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. దేశంలో అలజడి సృష్టించడానికి మతవిద్వేషాలు రగిలించడానికి ఉగ్రవాదులు చేసిన ఈ ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లో ఫలించబోదని దేశంలో ప్రజలు అందరూ ఈ సంఘటనతో ఐక్యం అవుతున్నారనిసిపిఐ రామకృష్ణ పేర్కొన్నారు. అమాయక ప్రజల ప్రాణాలు బలిగొంటున్న ఉగ్రవాదులను ఈ దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉగ్రవాదులు ప్రవేశించకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 370 ఆర్టికల్ కాశ్మీర్ తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని భారత్ ను విచ్ఛిన్నం చేయడానికి పక్క దేశాలు ఎన్నో కుట్రలు పన్నుతున్నాయని వీటి నుండి దేశాన్ని కాపాడుకొని ప్రజలను సురక్షితంగా కాపాడాలన్న కృత నిశ్చయం కేంద్ర ప్రభుత్వం వద్ద ఉండాలన్నారు. నిఘా వ్యవస్థ నిద్ర వస్తలో ఉండకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రాన్నిదని పేర్కొన్నారు.సంఘటనలు జరిగినప్పుడు దీనికి రాజకీయాలు రుద్దకుండా వాస్తవ పరిస్థితులను గమనించి ఉగ్రవాదులను అంతమొందించడం లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. సంఘటనలు అడ్డుపెట్టుకుని మతాల పేరిట మారణ హోమం, కులాల పేరిట కుంపటి సరికాదని సిపిఐ రామకృష్ణ సూచించారు.దేశంలో ప్రతి ఒక్కరూ ఏకతాటిపైకి వచ్చి మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా ఉగ్రవాదులను ఏరివేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను ఈ దేశం నుండి ప్రతి పౌరుడు తరిమికొట్టే విధంగా స్వీయ యుద్ధం చేయాలని ప్రకటించారు. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని అన్నారు. దాడికి పాల్పడిన వారిని,కుట్ర పన్నిన వారిని బయటకు లాగి తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో. కే చందు యాదవ్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు. కే నరసింహారెడ్డి బిఓసి జిల్లా కార్యదర్శి.కే సుధాకర్ ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు. కే కాసిం,కే లక్ష్మమ్మ,రామస్వామి ఎస్ కొండలయ్య బి నారాయణ,రఘు ధర్మ తేజ.టి,నితీష్ టి.గణేష్,తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** జమ్మూ కాశ్మీర్ పహాల్గామ్ లోని పర్యటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకొని వారిపై జరిగిన భయంకరమైన ఉగ్రదాడిని కండిస్తున్నాం అని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని చందనగర్ డివిజన్ అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ చౌరస్తా తిరిగి అంబేద్కర్ విగ్రహం వరకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో చందనగర్ డివిజన్ నాయకులు కట్ల శేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమంలో ఎంబిసి చైర్మన్ శ్రీ జెరిపేటి జైపాల్,శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళ నాయకులు,అధ్యక్షులతో కలిసి పాల్గొని ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించరు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ…పలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిని ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేస్తూ..ఉగ్రవాదుల చర్యను ఖండించారు… కార్యక్రమంలో నాయకులు,మహిళ అధ్యక్షులు,నాయకులు,డివిజన్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు హాఫీజ్పేట్ కార్పొరేటర్ పూజిత గౌడ్ మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు,నాయకులు మహిపాల్ యాదవ్,ఉరిటీ వెంకట్ రావు,మన్నెపల్లి సాంబశివరావు, సౌందర్య రాజన్, జవీద్,సునీత రెడ్డి,అనిత,నితిన్ గౌడ్,బలరాజ్ ముదిరాజ్ ,శేఖర్ ముదిరాజ్,శ్రీహరి గౌడ్,శివానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జైళ్లలో సంస్కరణలు, పునరావాస చర్యలు చేపట్టాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** జైళ్లలో సంస్కరణలు, పునరావాసం చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జాతీయ కారాగార




ఆలోచనాపరుల వేదిక విజ్ఞప్తి చేసింది. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రిజన్ వరల్డ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, తెలంగాణ జైళ్ల మాజీ డైరెక్టర్ జనరల్ ఐపిఎస్(రిటైర్డ్) వి.కె.సింగ్ మాట్లాడుతూ జాతీయ కారాగార ఆలోచనాపరుల వేదిక అయిన ప్రిజన్ వరల్డ్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ లో జాతీయ కారాగార మహాసభలు జరిగాయని తెలిపారు. భారత దేశంలో జైళ్ల సంస్కరణలు, పునరావాసానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు జైలు, కరెక్షనల్ అధికారులు, ప్రస్తుత, రిటైర్డ్ జైళ్ల శాఖల అధిపతులు, సైకో సోషల్ వర్కర్లు, ఎన్జీవోలు, విద్యావేత్తలను ఏకతాటిపైకి తీసుకురావడానికి 60 మందికి పైగా నిపుణుల మద్దతుతో ఈ మహా సభలు జరిగాయన్నారు. జైళ్ల శాఖలో వివిధ రాష్ట్రాల్లో 30 శాతం నుంచి 50 శాతం వరకు ఉన్న ఖాళీలు భర్తీ చేయాలన్నారు. జైళ్లలో సంస్కరణలు, పునరావాసం చేపట్టడానికి కరెక్షనల్ సిబ్బంది కొరతను తీర్చాలన్నారు. జైలు సిబ్బంది, ఖైదీల యొక్క పేలవమైన పని, జీవన పరిస్థితులు మెరుగుపర్చాలని అన్నారు. మానసిక, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు కల్పించాలని కోరారు. జైళ్లలో మహిళలు, పిల్లలు, బయట కుటుంబ సభ్యుల పరిస్థితులు దాయనీయంగా ఉన్నాయన్నారు. జైలు సిబ్బందికి విద్య, నైపుణ్య శిక్షణ, నైపుణ్యాభివృద్ధికి అవకాశాలు లేకపోవడం వంటి అంశాలపై ఇందులో చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో విశ్రాంత ఐపిఎస్ అధికారి ఎ.నర్సింహా, వినోద లక్ష్మీ, ఎల్ఎం.చౌదరి, బేరిక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభోత్సవములు బేరి రామచంద్ర యాదవ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** ఎన్ ఎన్ రెడ్డి టెక్స్ టైల్స్ మెయిన్స్ బోటిక్ వారి ఆధ్వర్యంలో శ్రీవారి చలివేంద్రం ప్రారంభోత్సవం జలం జీవం నీరే జీవకోటికి ఆధారం అని బేరి రామచందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపలి బాపూనగర్ ఎన్.ఎన్.రెడ్డి టెక్స్టైల్స్ మెయిన్స్ బోటిక్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రీవారి చలివేంద్రం కార్యక్రమం నిర్వహిస్తారు.ఈ చలివేంద్ర ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్,ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ ప్రోపరేటర్ కుశల్ సింహారెడ్డి వారి స్టాఫ్ మౌలానా గారు నర్సింగ్ రావు, నేతాజీ నగర్ కాలనీవాసులు కె నరసింహ యాదవ్ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్ గారు సూర్య చంద్ర రెడ్డి, ఎక్సైడ్ బ్యాటరీ సర్వర్ గారు కపిల్ చిట్ఫండ్ గ్రూప్ ఆఫ్ మేనేజర్స్ యాదవ్ రెడ్డి గారు మొగ్రి సత్తయ్య, అశోక్, రమేష్, దేవేందర్, కృష్ణ, ఓంకార్, రాఘవేందర్, రాజ్ కుమార్, కిషన్, కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ ప్రాణకోటికి నీరే ఆధారం నీరు లేనిదే జీవం లేదు.మంటల మండుతున్న ఎండల్లో బాటసారులకు తాగునీరు అందిస్తున్నటువంటి కుశలసింహారెడ్డి గారికి అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం కలిగి




ఉండాలి అని అన్నారు.ప్రతి యేటా ఈ కార్యక్రమం నిర్వహిస్తూ ఎంతో మంది దాహార్తిని తీరుస్తూ వారి నుంచి ఆశీస్సులు అందుకుంటూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించాలని మీకు ఈ అద్భుత కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నందుకుగాను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. సకల కోటి జీవులకు ఆహారం వేరు కావచ్చు కానీ దాహానికి మాత్రం నీరు కావాలి. అట్టి నీరును వృధా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనదని అన్నారు.

## కుమ్మరి కుంట చెరువు సుందరీకరణలో పిఏసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ప్రశాంత్ హిల్స్ కాలనీ లో గల కుమ్మరి కుంట చెరువు సుందరీకరణ లో భాగంగా ప్రశాంత్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గేట్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మొక్కను నాటిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాం ధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ… ప్రశాంత్ హిల్స్ కాలనీ వాసుల కృషి అభినందనియం అని, కాలనీ వాసులు సమిష్టి కృషితో చెరువు ను పరిశుభ్రంగా ఉంచుకోవడం గేట్ ను ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం అని, చెరువు లో చెత్త చెదారం వేయకుండా చుట్టూ ఫెన్సింగ్ వేయడం జరిగినది అని %ాజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, చెరువుల సుందరీకరణ తో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుద్దా మని, చెరువుల జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే నా ధ్యేయంగా పనిచేస్తానని,చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి ,జీవ వైవిధ్యం పెరుగుతుంది,పక్షులు వలసలు మొదలు అవుతాయి అని, చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని , చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్ళతో సమానమని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. కుమ్మరి చెరువు దశ దిశ మారుస్తామని,ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే నా లక్ష్యం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.చెరువు సుందరీకరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టడం జరుగుతుంది అని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి



తీసుకువస్తామని, పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ,మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం ,పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం చెరువు యొక్క అలుగు నిర్మాణము,చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని ,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు. చెరువు ల వాకింగ్ ట్రాక్ నిర్మాణం గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది.త్వరిత గతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జగదీష్, శేఖర్ రెడ్డి, ప్రభాకర్,రాజు,పద్మ ,అమర్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి ఆశీస్సులతో మహా అన్నదాన కార్యక్రమం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** కర్మన్ ఘాట్ పరిధిలోని శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం అనేది మహా గొప్ప కార్యక్రమమని ట్రస్ట్ వారు ఈ సందర్భంగా అన్నారు అన్నం' అంటే ఆహారం, 'దానం' అంటే ఇవ్వడం లేదా దానం చేయడం. అన్నదానాన్ని వివిధ రకాల దానంలో 'మహాదానం' అంటారు.ప్రతి జీవికి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి కొన్ని ప్రాథమిక అంశాలు అవసరం. బట్టలు, ఆశ్రయం వంటి అంశాలు జీవన నాణ్యతను ప్రభావితం చేస్తున్నప్పటికీ, ఆహారం లేకపోతే జీవితమే లేదు.అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. అని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో బెనర్జీ మనీపాల్ రెడ్డి సుబ్రహ్మణ్యం హరిబాబు యాదగిరిరావు నరసింహారెడ్డి పాశం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు




## పిడుగు పడి మహిళా మృతి.

ముని పల్లి ఏప్రిల్24 (ప్రజాజ్యోతి ): గురువారము రోజున సాయంత్రము గాలి ,వాన,బీభత్సం సృష్టించింది.జాతీయ రహదారి 65 పైన గల బుదేరా చవురస్తా సమీపములో గల తాజ్ దాణా దగ్గర వర్షము తగ్గే ధాక ఆగాలని భావించిన ఓ మహిళ తాజ్ దాణా దగ్గర ఆగింది. అనుకోకుండా ఒక్క సారిగా ఉరుములు మెరుపులు మెరిసాయి.మహిళపై పిడుగు పడింది. అని అక్కడే ఉన్న స్థానిక ప్రజలు తెలిపారు.ఈ ఘోర ప్రకృతిప్రమాదవశాత్తు పిడుగు పడి మరణించిన మహిళ ను చూసి స్థానిక ప్రజలు కొంతసేపు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు.ఈమె ఎవ్వరూ అనే వివరాలు తెలియరాలేదు.

## పహాల్గామ్ లో టూరిస్టులపై ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

చేవెళ్ల ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి): పహాల్గామ్ లో టూరిస్టులపై ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నమని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు.చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ మహాసభను గ్రామ కార్యదర్శి నీలని ఎలీషా అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ.. కాశ్మీర్ ప్రాంతంలో టూరిస్టులపై జరిగిన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రదాడిని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని 27 మంది అమాయక ప్రజలు ఉగ్రవాదానికి బలి అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో గత మూడు సంవత్సరాల నుండి ఆర్మీ రిక్రూట్మెంట్ జరగడం లేదని రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ చెప్పడం పాలకపక్షాలు సిగ్గుతో తల దించుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.దేశంలో 145 కోట్ల మంది ఒకసారి తలచుకుంటే ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూ భారతదేశం పైకి ఉసిగొలుపుతున్న పాకిస్తాన్ అనే దేశం ఎక్కడ ఉంటుందో ఒకసారి ఊహించుకోవాలని హెచ్చరించారు. దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మైనారిటీలపై దళితులపై దాడులు పెరిగాయని నిత్యవసర వస్తువులు ఆకాశాన్ని ఉంటున్నాయని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే భారతదేశంలో మాత్రం దానికి భిన్నంగా గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ప్రజల యొక్క కొనుగోలు శక్తి రోజుకు తగ్గుతుందని దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని ఆర్థిక దోపిడీ జరుగుతుందని బడా పారిశ్రామికవేత్తలకు బడా బాబులకు పాలక పక్షాలు వత్తాసు పలుకు తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని లేదంటే ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జి కే రామస్వామి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య




శేరిలింగంపల్లి,ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): దేశ సరిహద్దు జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేసిన దాడి పిరికిపంద చర్య అని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. సగర సంఘం ఆధ్వర్యంలో గచ్చిబౌలి అంజయ్య నగర్ లో ఉగ్ర దాడులను నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తూ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ నరమేధం సృష్టిస్తున్న ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ను ప్రపంచ దేశాలు ఏకాకిని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 28 మంది పర్యాటకులను అతి దారుణంగా కాల్చి చంపి నర మేధం సృష్టించిన పాకిస్తాన్ తో భవిష్యత్తులో దౌత్య సంబంధాలను పెట్టుకోవద్దని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ప్రభుత్వానికి భారతదేశం ఏ విధంగా కూడా సహకరించకూడదని అభిప్రాయపడ్డారు. ప్యాంట్లు విడిపించి మరీ హిందువులను గుర్తించి చంపడం అనేది ఈ దేశంలో ఉన్న హిందువులందరూ కూడా గ్రహించి ఇప్పటికైనా జాగ్రత్తం కావలసిన అవసరం ఉందని తెలియజేశారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు సహకరించే వ్యక్తులను గుర్తించి దేశం నుంచి తరిమేయాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల పై చేపట్టే ఎలాంటి కఠినమైన చర్యలకైన తమ సమాజం కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షులు చెన్నయ్య సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్ రాములు సగర, కోశాధికారి దిండి రామస్వామి సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి సీతారాం సగర, సగర సంఘం అంజయ్య నగర్ ప్రధాన కార్యదర్శి గడ్డపార రవీందర్ సగర, కోశాధికారి రవికుమార్ సగర, రాష్ట్ర మహిళా సంఘం కార్యనిర్వాక కార్యదర్శి చంద్రకళ సగర, అంజయ్య నగర్ మహిళా సంఘం అధ్యక్షురాలు సిహెచ్ రాధా సగర, సంఘం సీనియర్ నాయకులు గౌని మన్యంకొండ సగర, అంజయ్య నగర్ యువజన సంఘం అధ్యక్షులు కెపి వెంకటేష్ సగర, ప్రధాన కార్యదర్శి గౌని సత్యం సగర తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదం నశించాలి మానవత్వం పరిమళించాలి

అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) : జమ్మూకాశ్మీర్ పహల్గాన్ లో టూరిస్ట్ లపై తీవ్రవాదుల దాడిలో మరణించిన వారికి సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల సమితి ఆధ్వర్యంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ రావినారాయణ రెడ్డి కాలనీ లో కోవొత్తుల ర్యాలీ తో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం పేరు తో దాడులు చేయటం చాలా బాధాకరమని ప్రజాస్వామ్య దేశం లో అన్నిమతాల ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందన్నారు,ఇది సహించలేని పాకిస్తాన్ బాంగ్లాదేశ్ చైనా లాంటి దేశాల తీవ్రవాదులు భారతదేశం పై దాడులు చేస్తే భారతీయులు సహించేదిలేదన్నారు, దేశ రక్షణకోసం బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించి అవసరం మేరకు ఆర్మీ నియామకాలు చేపట్టాలన్నారు,మరణించిన వారికి సిపిఐ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బతి లక్ష్మణ్, మండల పార్టీ నాయకులు ఏఐఎస్ఎఫ్, ఏఐ వైఎఫ్ నాయకులు కేతరాజు నర్సింహా, నవనీత, అరుణ, పుల్లయ్య, యాదగిరి మధు, వెంకటేష్, వినోద్,శ్రావణి వినోద్, గణేష్,కార్తీక్, శేఖర్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



## మోదీ చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ అవార్డు

**అవార్డు అందుకున్న మాల్ పంచాయతీ కార్యదర్శి రాజు**

**ఆత్మ నిర్బర్ లో బాగంగా జాతీయస్థాయి ఉత్తమ అవార్డు**

**రాజును ప్రశంసించిన ఎంపిడీవో నరేందర్ రెడ్డి**




యాచారం, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): మాల్ గ్రామపంచాయతీ జాతీయ స్థాయి ఉత్తమ అవార్డును అందుకుంది. ఏటా వివిధ అభివృద్ధి పనుల్లో బాగంగా ఆత్మ నిర్బర్ విభాగంలో మాల్ గ్రామపంచాయతీ జాతీయస్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గురువారం బీహార్ లోని మధుబనీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాల్ పంచాయతీ కార్యదర్శి రాజుకు ఉత్తమ పంచాయతీ అవార్డు పురస్కారాన్ని ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా బహుకరించారు. పన్నుల వసూళ్లు, మొక్కల పెంపకం, ప్రజారోగ్యం పై శ్రద్ధ వహించడం చెత్త వ్యర్థాలను డంపింగ్ చేయడం, పారిశుధ్య నిర్వహణ, ఇతర అన్ని పనులకు గాను మాల్ గ్రామపంచాయతీ ఉత్తమ జాతీయ అవార్డుకు ఎంపిక అయింది. మాల్ గ్రామాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలవడం పంచాయతీకి అవార్డు రావడానికి కృషి చేసిన ఎంపిడీవో నరేందర్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు మాజీ సర్పంచ్ కవిత శేఖర్ గౌడ్ కు రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ అవార్డు అందుకోవడంలో నిర్విరామంగా కృషి చేసిన రాజును ఎంపిడీవో నరేందర్ రెడ్డి ప్రశంసించడంతోపాటు తమ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిడీవో నరేందర్ రెడ్డి, ఎంపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# గురు పీఠం దేవాలయంలో ప్రతిష్ఠించే విగ్రహాల ఊరేగింపు

### ఊరేగింపులో పాల్గొన్న ప్రముఖులు భక్తులు ప్రజలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 24:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠంలో నిర్మిస్తున్న షిరిడి సాయిబాబా దత్తాత్రేయ దేవాలయాలలో ప్రతిష్ఠించే సాయిబాబా దత్తాత్రేయ విగ్రహాలను గురువారం నాడు శివ్వంపేట మండల కేంద్రంలోని రామాలయం నుండి గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం వరకు ప్రముఖ పురోహితులు శాస్త్రుల వామన శర్మ ఆధ్వర్యంలో ఊరేగింపుగా తీసుకువెళ్లడం జరిగింది.శ్రీ గురు పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో ఈ దేవాలయాలు నిర్మించిన విషయం అందరికీ తెలిసింది . సాయిబాబా దత్తాత్రేయ స్వామి ఊరేగింపు శోభయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. ప్రముఖులు ప్రజలు భక్తులు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్,సాదరంగా ఆహ్వానించారు. ఈ ఊరేగింపు దైవ సాంప్రదాయ పద్ధతిలో మంత్రోత్సవం మధ్య తీసుకువెళ్లడం జరిగింది. ఈ ఊరేగింపు కార్యక్రమం లో రాష్ట్ర హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్,మాజీ సర్పంచులు పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా,పత్రాల శ్రీనివాస్ గౌడ్,స్వరాజ్ లక్ష్మి శ్రీనివాస్ గౌడ్,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి,గౌరవాధ్యక్షులు



ఇసుగారి మల్లేష్,మాజీ ఉపసర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేష్,ప్రముఖ వ్యాపారవేత్తలు నోముల హనుమంతు గుప్తా,రాజ్యం బిక్షపతి యాదవ్,నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,వారాల గణేష్,ఇసారపు రాజు గౌడ్,దానబోయిన కృష్ణ,వంజరి గౌరీ శంకర్,బిజిలిపురం సత్తయ్య,బాసంపల్లి ప్రభు లింగం గౌడ్,కమలయ్య గారి వెంకటేష్,కొత్తపేట వెంకటేష్ గౌడ్,భీమనపల్లి మురళి,బల్కంపేట భాస్కర్ కొంతనపల్లి సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.



## అకాల వర్షంతో రైతులు లబోదిబో

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 24:** శివ్వంపేట మండలంలో గూడూర్ ఎదులాపూర్ తిమ్మాపూర్ పలు గ్రామాలలో రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కల్లల వద్ద రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఆరబోయగా అకాల వర్షం రావడంతో వర్షందాటికి రైతులు పండించిన వరి ధాన్యం కొట్టుకుపోయింది అని రైతులు దిక్కు తోచని స్థితిలో లబోదిబోమంటూ వరి ధాన్యం చూస్తూ ఉండిపోయారు,వరి కోతకు వచ్చే సమయంలో చెడగొట్టు వానలతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు,అకాల వర్షంతో నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు,

## విద్యార్థిని అదృశ్యం..కేసు నమోదు



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి) :** విద్యార్థిని అదృశ్యమైన సంఘటన పై కేసు నమోదైనట్లు ఎస్సై లింగం తెలిపారు. గురువారం ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన కంచర్ల కృష్ణవేణి (19) కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 23న మధ్యాహ్నం నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని అన్నపూర్ణ ఆస్పత్రికి వెళ్ళింది.తల్లి గారైన చంద్రకళ బంధువులతో ఆసుపత్రి లోనికి వెళ్లి తిరిగి వచ్చేసరికి కృష్ణవేణి కనిపించలేదు. దీంతో కుటుంబీకులు బంధువులు చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించలేదు. తల్లి కంచర్ల చంద్రకళ ఫిర్యాదు మేరకు నర్సాపూర్ ఎస్సై లింగం ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వివరాలు వెల్లడించారు.

## లబ్ధిదారుడి ఇంట్లో సన్న బియ్యం భోజనం

**-గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి**

**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఏప్రిల్ 24:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి కలసి కొడే సత్తయ్య నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులతో కలిసి రేషన్ షాపుల్లో పంపిణీ చేసిన ప్రభుత్వ సన్న బియ్యంతో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ప్రజల సంక్షేమానికి నిబద్ధతతో పని చేస్తుందని అన్నారు. బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా పేద ప్రజ లపై ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొ న్నారు. పేదలకు అండగా నిలబడడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ బిల్లు ఇప్పించండి

**బషీరాబాద్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో గురువారం రోజు భూభారత్ చట్టం అవగాహన కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా గత సంవత్సరం నవంబర్ నెలలో సమగ్ర కుటుంబ సర్వే ప్రైవేట్ వ్యక్తులచే ఆన్లైన్లో వివరాలు నమోదు చేయడం జరిగింది ఒక్కొక్క దరఖాస్తుకు 30 రూపాయలని చెప్పడం జరిగింది ఇంతవరకు ఆరు నెలలు అవుతున్న బషీరాబాద్ మండలం 57 మంది డాటా ఎంట్రీ చేసిన వారికి డబ్బులు ఇవ్వలేదని డాటా ఎంట్రీ సభ్యులు రాజశేఖర్ 6000 అప్లికేషన్ చేశారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

### ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలో కాశీం పూర్ గ్రామంలో గురువారం రోజు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, కలిసి ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, కలెక్టర్ కు ఐకెపి ఆధ్వర్యంలో శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు సోలార్, పెట్రోల్ బంక్, అనేక అంశాలపై ప్రభుత్వ మీకు అండదండలు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, శంకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఏపీవో పద్మారావు, కాశీంపూర్ గ్రామ మహిళ సంఘం అధ్యక్షురాలు మంగమ్మ, కార్యదర్శి అరుణమ్మ, కోశాధికారి, సునీత, సీసీలు రాములు, సేవ్య



నాయక్, నవీన్, సరళ, కృష్ణ, నరసమ్మ,సుల్తాన్, ఐకెపి సభ్యులు బాలమణి, పద్మమ్మ, వినోద, వెంకటమ్మ, గ్రామ పెద్దలు సురేష్ గౌతమ్, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆవులం నర్సింలు, యువ నాయకుడు బాలకృష్ణ, రవీందర్, వీరేశం, గ్రామ యువకులు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అధిక నిధులు మంజూరు చేసి రహదారుల పనులు పూర్తి చేస్తాం

**- రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

**- రూ.1.81 కోట్ల నిధులతో అనంతగిరిలో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభం**

**- రూ.4.45 కోట్ల నిధులతో కొత్తగూడెం నుండి బండారం వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి):** జిల్లాలో అధిక నిధులు మంజూరు చేసి రహదారుల పనులను చేపడుతన్నామని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ మండలం మదన్ పల్లి దగ్గర రూ. 4. 45 కోట్ల నిధులతో కొత్త గడి నుండి బంట్వారం వరకు చేపట్టే పునర్నిర్మాణ పనులకు స్పీకర్ శంకుస్థాపన చేశారు. తదనంతరం కోటి 81 లక్షల వ్యయంతో అనంతగిరి గుట్ట నంది విగ్రహం వరకు నిర్మించిన సీసీ రోడ్డును స్పీకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మెరుగైన రవాణా సౌకర్య వసతులు కల్పించేందుకు ఎన్ని నిధులైన వెచ్చిస్తామన్నారు. రవాణా ముఖ్యమైన రవాణా రహదారులతో పాటు తోపాటు గ్రామాల్లో సీసీ రోడ్ల ఏర్పాట్లకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని స్పీకర్ తెలిపారు. అనంతరం అటవీ శాఖ అతిథి గృహ ఆవరణలో మూడు కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపడుతున్న



4 కాటేజ్ లను స్పీకర్ పరిశీలించారు. ఇందులో భాగంగా అనంతగిరిగుట్ట రహదారిలో స్పీకర్ చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డీసీఎంఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో వినయ్ కుమార్ లు పాల్గొన్నారు.

# అభివృద్ధి, కార్య దక్షతకు ప్రతిరూపం కాంగ్రెస్



**యాలాల్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి:** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కార్య దక్షతతో ముందుకు వెళ్లడం కాంగ్రెస్ నైజం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం బండమీదిపల్లి గ్రామం నుండి మైలవరం వరకు రోడ్డు విస్తరణ పనులను వారు పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి సిసి రోడ్డు నిర్మించే విధంగా పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి డైరెక్టర్లు మాజీ సర్పంచులు బిసి సెల్ అధ్యక్షులు అమృతప్ప అగ్గనూర్ మాజీ సర్పంచ్ భీమప్ప జుంటుపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు విజయ్ కుమార్ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు



## కోర్వి చెడ్ గని గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలో కోర్విచెడ్ గని గ్రామంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయం దగ్గర బషీరాబాద్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చేతుల మీద రిబ్బెన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలం ఉష్ణోగ్రత ఈ సంవత్సరం ఎక్కువగా ఉంది కాబట్టి రోడ్డు పక్కన వెళ్లే వారికి చలివేంద్రాన్ని యువ నాయకుడు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన సందర్భంగా లక్ష్మణరావును అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, శంకర్ రెడ్డి, రాము నాయక్ ,గ్రామస్తులుగురు స్వామి రాములు, ఎల్లప్ప, వీరన్న, గురువప్ప, శంకర్, గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, కార్య దక్షతకు ప్రతిరూపం కాంగ్రెస్



యాలాల్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి: గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కార్య దక్షతతో ముందుకు వెళ్లడం కాంగ్రెస్ నైజం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం బండమీదిపల్లి గ్రామం నుండి మైలవరం వరకు రోడ్డు విస్తరణ పనులను వారు పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి సిసి రోడ్డు నిర్మించే విధంగా పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి డైరెక్టర్లు మాజీ సర్పంచులు బిసి సెల్ అధ్యక్షులు అమృతప్ప అగ్గనూర్ మాజీ సర్పంచ్ భీమప్ప జుంటుపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు విజయ్ కుమార్ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ శాఖ అధికారుల తీరు మార్చు మార్చుకోవాలి

**-సిపిఎం పార్టీ నాయకుడు శ్రీనివాస్**



**తాండూర్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణంలోని నివాసం ఉండే బాలస్వామి అనే వ్యక్తి ఇంటికి నూతనంగా విద్యుత్ మీటర్ మంజూరు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకున్న ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నరని సిపిఎం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు . నూతన కనెక్షన్ ఇవ్వకుండా తాత్కాలిక కనెక్షన్ కోసం రూ 8 వేల రూపాయలు కట్టాలని వేధింపులకు గురి చేస్తున్న ఏఈ, ఏడీలపై చర్య తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా 200యూనిట్ల వరకు గృహ జ్యోతి పథకంలో అవకాశం ఇస్తే అదనపు యూనిట్ల విద్యుత్ వచ్చిందని అధికంగా బిల్లులు వసూలు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. అధికార తీరుకు నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నేడు 11 గంటలకు తాండూర్ డివిజన్ ఏడి కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి, దానియేలు, సంజీవ్ శిలాస్ ఉన్నారు. మీటరు ఉండగానే మరో మీటర్ అడిగితే ఎలా అని తాండూర్ పట్టణ ఏఈ రఘువీర్ రెడ్డి వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న మీటర్ను తొలగించి కొత్త మీటర్ కావాలంటూ అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ కోసం రూ 7 వేల వరకు చలానా రూపంలో చెల్లించాల్సిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. పాత మీటరు ఉండగానే కొత్త మీటర్ ఇవ్వడం సాధ్యం కాదని అట్టి వ్యక్తికి చెప్పినట్లు వివరించారు. కావాలని అధికారులపై విమర్శలు చేయడం సరికాదన్నారు.

# భూభారతితో సమస్యల దూరం



**యాలాల్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి:** భూభారతితో రైతుల సమస్యలు దూరమవుతాయని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా సబ్ కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలిసి వారు భూభారతి పై రైతుల అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థను ఇందులో పొందుపరచడం జరిగిందన్నారు. పాసు పుస్తకాలలో భూమి పటం ను అందించనున్నామన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించాయో మ్యూటేషన్ చేసి రికార్డుల్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు వారసత్వంగా వచ్చిన భూములకు మ్యూటేషన్ చేసే ముందు నిర్ణిత కాలంలో విచారణ చేయనున్నారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూభారతి అని అన్నారు. హక్కుల రికార్డులో తప్పుల సవరణకు అవకాశం ఇందులో లభిస్తుందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం ఇందులో సాధ్యపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ సి చైర్మన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి తాసిల్దార్ అంజయ్య బీసీల అధ్యక్షుడు అమృతయ్య మాజీ కో ఆప్షన్ సభ్యులు అక్బర్ బాబా పేరు రాజేందర్ రెడ్డి డైరెక్టర్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం సోదరుడు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్24:** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన తెలంగాణ రాష్ట్ర సిఎం సోదరుడు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి.గురువారం రోజు సిఎం సోదరుడు తిరుపతి రెడ్డితో పాటు నారాయణ పేట నియోజకవర్గ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మరియు కాడ అధికారి వెంకట్ రెడ్డి పాల్గొని అల్లిపూర్ – దుప్పడుగట్టు– గోకుల్ నగర్,మోమినాపూర్ –బండ గోండా బిటి రోడ్డు,బొమ్మన్ పాడ్ – మోమిన పూర్ బిటి రోడ్డు,పెద్రిపాడ్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం అలాగే మద్దూరు పట్టణ కేంద్రంలో ఎంపీపీ ఎస్ పాఠశాల మరియు అంగన్వాడి భవనలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు,మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీమప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి,సంజువు,హన్మి రెడ్డి,వీరారెడ్డి మల్లికార్జున్,జంగం బాబు,చందు,యాసిన్, అశోక్ గౌడ్,సి.చంద్రప్ప,రవి,విజయ్,వివిధ గ్రామాల మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఉగ్రవాదుల దాడి అమానుషం

## మైనార్టీ నాయకులు ఎస్.ఎం. గౌసన్

**కొడంగల్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి న్యూస్ :** ఉగ్రవాదులు అమాయకులను పొట్టన పెట్టుకోవడం అత్యంత బాధాకరమని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదానికి బలి అయిన అమాయకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో సయ్యద్ ఆదిల్ హుస్సేన్ ఉగ్రవాదులతో పోరాడి భారత పర్యటకులను రక్షించే ప్రయత్నం చేసి ఈ ప్రయత్నంలో ఉగ్రవాదుల చేతిలో బలైపోయాడని ఆయన పేర్కొన్నారు. మానవత్వం మరిచి హిందూ ముస్లిం అనే తేడా లేకుండా ఉగ్రవాదులు అందరిని చంపారని పేర్కొన్నారు. మతాల మధ్య రాజకీయాలు చేయకుండా వాస్తవాలను పరిశీలించి ఉగ్రవాదులను అంతమొందించే లక్ష్యం భారత్ కు ఉండాలని అన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని కోరారు. ఈ సమయంలో వాస్తవాలను పక్కదారి పట్టించకుండా నిజాలను నిర్భయంగా వెలికి తీసి ఈ సంఘటనకు కారణమైన ఉగ్రవాదులను అత్యంత కిరాతకంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదానికి కులం మతం లేదని భారతీయులను చంపడమే లక్ష్యంగా వాళ్ళు వచ్చినట్టు కనిపిస్తుందని దేశంలోకి అడుగుపెట్టి అమాయకులను అత్యంత పాషవికంగా చంపిన ఉగ్రవాదాన్ని రూపుమాపాలని కోరారు. భారతదేశంలో ఆర్మీ వెంట అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని అందరూ ముక్తకంఠంతో ఉగ్రవాదాన్ని నశింపజేయడమే కోరుతున్నారని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ ఘటనలో గాయపడ్డ కుటుంబాలను అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు..

## చెరువు కాదు వర్షపు నీరు

**మోమిన్ పేట్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** అకాల వర్షాలు కురవడంతో దుర్గం చెరువు గ్రామంలో అధిక వర్షం కురవడంతో ఆంజనేయ స్వామి గుడి దగ్గర వర్షపు నీరు చేరి చెరువు మారింది గ్రామ వీధుల్లో సిసి రోడ్ లేక వాగుల నిలిచిపోయిన వర్షం నీళ్ల అనుకుంటున్నారు ప్రజలు చెరువు కాదు వర్షపు నీరు అని అన్నారు వర్షానికి డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక పైనుంచి రావడం వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం గ్రామంలో ఈ అవస్థ చూసే విధంగా ప్రజల ఆరోపించారు అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు గ్రామంల లో పరిసరాలు సౌకర్యంగా ఉండే విధంగా చూడాలని ప్రభుత్వ అధికారులు సూచించినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు



## తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2409/90

**శేర్లింగంపల్లి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి:** రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సంఘం సీనియర్ నాయకులు, వ్యవస్థాపక సభ్యులు శ్రీ.%దీ%.మానిక్ రావు గారి సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గడ్డం శ్రీనివాస్ గారు మరియు రాష్ట్ర నాయకులు పూల మాలతో శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. పలువురు నాయకులు మాట్లడుతూ మానిక్ రావు గారు సంఘానికి చేసిన సేవలను గుర్తు చేశారు.. అలాగే జమ్మూ కాశ్మీరు ఫహెల్ గామ్ ప్రాంతంలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో మరణించిన 28 మంది పర్యాటకులకు కూడా సంఘం నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడ్వైసర్, సీనియర్ నాయకులు %ా%. సుభాస్ గారు, రాష్ట్ర ఛైర్మెన్ %దీ%.రాజయ్య నాయక్ అధ్యక్షులు %ఖ%. కృష్ణ గారు,జనరల్ సెక్రెటరీ గడ్డం శ్రీనివాస్ జోనల్ ఛైర్మెన్ %దీ% బాస్కర్ గారు,అధ్యక్షులు %ఏ%. ఆనందం గారు, సెక్రెటరీ %ఖ%. నిరంజన్ హైద్రాబాదు రీజినల్ అధ్యక్ష,కార్యదర్శులు సుధాకర్, శంకర్ సికింద్రాబాద్ రీజినల్ సెక్రెటరీ %దీ దీ% సింగ్ రంగారెడ్డి రీజినల్ అధ్యక్షుడు రామచంద్ర సంఘం రాష్ట్ర కార్యాలయంలో వ్యవస్థాపక సభ్యులు శ్రీ ధమాస్ రావు గారితో కలిసి శ్రీ మాణిక్ రావ్ గిరి సంతాప సభ్యులు మరియు వివిధ డిపోల నాయకులు పాల్గొన్నారు .



## అన్నదానం మహా పుణ్య కార్యం: డిపో మేనేజర్ యాదయ్య

**నాగర్ కర్నూల్,( టౌన్ )ఏప్రిల్ 24ప్రజా జ్యోతి :** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా పుణ్య కార్యమని నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ యాదయ్య అన్నారు.గురువారం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆరాధన మహోత్సవం సందర్భంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి లో,బస్టాండ్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భములో యాదయ్య మాట్లాడుతూ రాబోయే రోజులలో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వివిధ బస్టాండ్లలో సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి విజయవంతంగా ప్రజల దాహార్తిని తీరుస్తున్నారని.ఈరోజు సత్యసాయి వర్ధంతి సందర్భంగా ప్రజలకు అన్నదానం చేయడం మహా పుణ్యకార్యమని ఆ భగవంతుని కృపాకటాక్షాలు ఉండాలని అందరూ కూడా ఈ అన్నదానాన్ని మహా ప్రసాదంగా స్వీకరించి భోజనం చేసుకొని వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు గ్యారేజ్ ఇంచార్జ్ భాస్కర్, ట్రాఫిక్ ఇంచార్జ్ జె.ఆర్ రెడ్డి,సత్య సాయి సేవా సమితి కన్వీనర్ హాకీం విశ్వప్రసాద్,సంస్థ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# మహనీయుల జాతరను విజయవంతం చేయాలి

**-కేంద్ర హెూం మంత్రి అమిత్ పదవికి రాజీనామ చేయాలి**

**-కొత్తపల్లి కుమార్ డిమాండ్**

**నాగర్ కర్నూల్,( టౌన్ )ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** ఏప్రిల్ 26న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని, జడ్పీ మైదానంలో బహుజన మహనీయులు మహాత్మా జ్యోతిభా పూలే, బాబాసాహెబ్ డా.అంబేద్కర్, మాన్యవర్ కాన్షీరాంల జయంతుల సందర్భంగా సాయంత్రం 4 గం.లకు బహుజన మహనీయుల జాతర నిర్వహిస్తున్నట్లు బి ఎస్ పి అసంబ్లీ కన్వీనర్ కొత్తపల్లి కుమార్ తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఎస్పీ జాతీయ కో-ఆర్డినేటర్,రాజ్యసభ రాంజీ గౌతమ్,రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ మరియు బిఎస్పీ రాష్ట్ర కమిటీ నాయకులు వస్తున్నట్లు తెలిపారు. దేశంలోని ఎంపీ,ఎంఎల్ఏ సీట్లు, సంపద, వనరులు జనాభా ప్రాతిపాదికన పంచడమే లక్ష్యంగా బిఎస్పీ పనిచేస్తుందని బహుజనులకు రాజ్యాధికారం బిఎస్పీతోనే సాధ్యం అన్నారు. కాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ ఉంటే దేశ ప్రజలకు రక్షణ ఉంటుంది అనే నినాదం ఏం అయిందని తక్షణమే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నైతిక బాధ్యత వహించి తన హెూం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జరిగిన సంఘటనపై సీబీఐ విచారణ చేపట్టాలనీ ఉగ్రవాదుల దాడుల్లో చనిపోయిన దేశ ప్రజల కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం స్వాంతన చేకూర్చాలని ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన వారికి నివాళిగా ఒక నిమిషం మౌనం పాటించడం జరిగింది.జిల్లాలోని బహుజనులు అంతా పెద్ద ఎత్తున్న తరలి వచ్చి 26న జరిగే మహనీయుల జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర %జుజు% మెంబర్ పృథ్వీరాజ్,నాగర్ కర్నూల్ అసెంబ్లీ అధ్యక్షులు కళ్యాణ్,కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య,నాగర్ కర్నూల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మదుపు నాగేష్, బిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సబ్ జైలును సందర్శించిన న్యాయసేవ కార్యదర్శి నసీమ్ సుల్తానా

**నాగర్ కర్నూల్,( టౌన్ )ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి నసీం సుల్తానా గురువారం నాగర్ కర్నూల్ పట్టణం లోని సబ్ జైలును సందర్శించారు.ఈ సందర్భంగా జైల్లో కల్పిస్తున్న సౌకర్యాలు,తినే ఆహార పదార్థాలను, వంటగదిని,వాష్ రూమ్ ను పరిశీలించి ఖైదీలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎవరికైనా న్యాయ సహాయం కావలిస్తే మా సంస్థ తరపున ఉచితంగా న్యాయ సహాయం అందించి ప్రభుత్వ న్యాయవాదిని నియమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సి%ఖ%ల్ అడ్వకేట్ శ్రీరామ్ ఆర్య,పవన్ శేషు,డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ సాయి,జైల్ సూపరింటెండెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## వరంగల్ రజతోత్సవ సభ ఏర్పాట్లను సందర్శింనబాసు హనుమంతు నాయుడు

**సభను పరిశీలించిన హనుమంతు నాయుడు**

**గద్వాల( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 24:** ఈనెల 27వ తేదీన హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి దగ్గర జరుగుతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గ సందర్శించారు,రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించి అలాగే గద్వాల నియోజకవర్గ నుండి సభకు వచ్చే వాహనాల పార్కింగ్,రూట్ మ్యాప్ ను వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ని అడిగి తెలుసుకున్నారు.బాస్ హనుమంతు నాయుడుతో పాటు,చక్రిదర్ రావు,పాతపాలెం శ్రీనివాస్ గౌడ్,ఎహొనేష్, వెంకటేష్ నాయుడు, రాజు నాయుడు, రాయపురం వీరేష్, శ్రీరాములు, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత:మద్దూర్ ఎస్సై విజయ్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్24:** మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా సూరారం లింగాల్ చెడు వాగు నుంచి గురువారం రోజు తెల్లవారుజామున అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను %చీశీ. ఞూ 22ఔ%3861, ట్రాలీ నెంబర్ %ఞూ 22 ఔ%3862 గల ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి రఘు నాయక్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విజయ్ తెలిపారు.మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## పేకాట స్థావరం పై మఖ్తల్ పోలీసుల దాడులు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం మంథన్ గోడ్,కాట్రేవుపల్లి గ్రామ శివారులలో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా పక్క సమాచారంతో మఖ్తల్ సీఐ రామ్ లాల్ ఆధ్వర్యంలో మఖ్తల్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు పేకాట శిబిరంపై ఆకస్మికంగా దాడులు నిర్వహించి 12 మంది వ్యక్తులను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడినటువంటి 8 12 మంది నుండి 31,900 రూపాయల నగదు 12 సెల్ ఫోన్లను, మూడు బైక్లను,పేక ముక్కలను స్వాధీనం చేసుకొని 12 మందిపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు.

## 28 మంది హత్యలకు కారణమైన ఉగ్రవాదులను కాల్చివేయాలి

**-ఉగ్రవాద ధాడులను ఖండించిన బి సి నాయకులు**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** ఉగ్రవాదుల దాడులను జాతీయ బిసి సంఘం జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఖండించారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో గురువారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడులను వ్యతిరేకిస్తూ ఈ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదుల దుర్మార్గపు దాడిని సమస్త సమాజమంతా ఖండించాలని,ఇలాంటి విద్రోహ చర్యల ను అరికట్టాలని డిమాండ్ చేశారు.కేంద్ర ఇంటలిజెన్స్ వైఫల్యం ఇందులో స్పష్టంగా కనిపిస్తుందని, ఇలాంటి దుర్మార్గులను,మౌఢ్యపు దాడులను ఎదుర్కోవటంలో కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఇంటలిజెంట్ పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి నిందితులను త్వరగా సేదించి మరణకాండ కు ప్రతి చర్యగా నిందితులను కాల్చివేయాలన్నారు.



ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కొక్కరికి ఐదు కోట్ల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ళ నిరంజన్.రిటైర్డ్ హెడ్మాస్టర్ బాల శంకర్,ఎం. రవీందర్ గౌడ్,కుంభం మల్లేష్ గౌడ్,జూపల్లి నిరంజన్,తోటపల్లి బాలస్వామి గౌడ్,కడారి వీరయ్య,మౌలానా,కాళ్ల చైతన్య,మధు పాల్గొన్నారు.

## మే 1 నుండి సంక్రమిత రోగాల స్క్రీనింగ్ టెస్టులు

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి :** మే 1వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి కెవి.స్వరాజ్యలక్ష్మి అన్నారు గురువారం కలెక్టరేట్ లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్క్రీనింగ్ టెస్ట్ ల ద్వారా అసంక్రమిత వ్యాధులను గుర్తించేందుకు వీలుకలుగుతుందని ఈ టెస్టుల ద్వారా రక్తపోటు, మధుమేహం,క్యాన్సర్,పక్షవాతం,కిడ్నీ వైఫల్యం తదితర వ్యాధులను గుర్తించవచ్చని అన్నారు.ఈ ప్రజల్లో 65% మరణాలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో వైద్యాధికారులు,వైద్య



సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**అవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాను ఉపయోగించవద్దు**

**విద్యార్థి దిశ చాలా కీలకం**

**సక్రమ మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి వెళ్తారు**

**మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన**

**హుస్నాబాద్ ఏఎస్ఐ మనెమ్మ**



**హుస్నాబాద్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్ ఏఎస్ఐ మనెమ్మ అన్నారు. జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ హుస్నాబాద్ ఓపెన్ ఇంటర్ ఎగ్జామ్స్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి గురువారం హుస్నాబాద్ షీటీం తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల మాటలు



నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే పోలీసులకు, షీటీమ్స్ ను కానీ సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.